అద్దె భవనంలో విద్యార్థుల అవస్థలు

- సమస్యల్లో పిట్లం జ్యోతీబా పూలే బాలికల గురుకుల పాఠశాల
- మురికినీళ్లతోనే విద్యార్థుల సావాసం

పిట్లం(జుక్కల్) : గ్రామీణ ప్రాంత పిల్లలకు ఉన్నత మైన విద్యను అందించేందుకు ప్రభుత్వం జ్యోతీబా పూలే గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసింది. అయితే పిట్లం జ్యోతీబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో మాత్రం వసతుల్లేక విద్యార్థులు కొట్టు మిట్టాడుతున్నారు. పిట్లం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జ్యోతీబాపూలే గురుకుల పాఠశాల అద్దె భవనంలో కొనసాగుతోంది. అద్దె భవనంలో ఎలాంటి సౌకర్యాలు లేవు. గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన బాత్రూంలలో మురికి నీరు చేరి విపరీతమైన దుర్గంధం వస్తోందని విద్యార్థినులు ఆవేదన చెందుతున్నారు. వసతి గృహంలో మూత్ర శాల, మరుగుదొడ్ల నిర్వహణ కూడా సక్రమంగా లేకపోవడంతో నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి దుర్గంధం వెదజల్లే పరిస్థితి ఏర్పడింది. గురుకుల పాఠశాలలోని గదులలోని ఫ్లోరింగ్ కుంగిపోయి ఉండడంతో విద్యార్థినిలు వాటిని తట్టుకుని పడి విద్యార్థులకు అనేక గాయాలయ్యాయి. పాఠశాల ప్రహరీ లోపల, పాఠశాల ఎదుట మురికినీరు నిల్వ


పిట్లం జ్యోతీబాపూలే గురుకుల పాఠశాల ఎదుట నిలిచిన మురికినీరు

ఉంటుంది. పిట్లం జ్యోతీబాపూలే గురుకుల పాఠశాలలో 5వ తరగతి నుండి ఇంటర్ వరకు 556 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.

పట్టించుకోని అధికారులు..

పాఠశాలలో వసతులు లేక విద్యార్థినిలు ఇబ్బందులకు గురవుతున్నప్పటికీ సంబంధిత అధికారులు


పిట్లం గురుకుల పాఠశాల లోపల కుంగిపోయిన ఫ్లోరింగ్

గాని, భవన యజమాని గాని, పాఠశాల సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ఎవరు పట్టించుకోవడంలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి పాఠశాలలోని సమస్యలకు పరిష్కారం చూపాలని విద్యార్థినులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

క్లుప్తంగా

విద్యార్థులు ఆందోళన చెందవద్దు



గాంధారి(ఎల్లారెడ్డి) : జీవితంలో ప్రతి ఒక్కరికి సమస్యలు వస్తుంటాయని, సమస్యలు వచ్చినప్పుడు మానసికంగా ఆందోళన చెందకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని ఇంపాక్ట్ ట్రైనర్ నక్క నవీన్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి మానసిక ఆందోళన తక్షణ పరిష్కారం అనే అంశంపై మాట్లాడారు. ఇంపాక్ట్ కో-ఆర్డినేటర్ శ్రీధర్, కాలేజీ ప్రిన్సిపాల్ గంగారాం తదితరులున్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



ఎల్లారెడ్డి: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని యాంటీ నార్కోటిక్ డీఎస్పీ సోమనాథం అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి మోడల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్సై మహేశ్, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ శంకరయ్య తదితరులున్నారు.

విశ్వకర్మ యోజన చెక్కుల పంపిణీ



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండల కేంద్రంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ సహకారంతో విశ్వకర్మయోజన చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు సున్నం సాయిలు మాట్లాడుతూ నస్రుల్లాబాద్ మండలానికి చెందిన 11 మంది లబ్ధిదారులకు రూ. 1 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఓవర్సీస్ మేనేజర్ రాహుల్, జిల్లా అధికార ప్రతినిధి హన్మాండ్లు తదితరులున్నారు.

పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శికి సన్మానం



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని కృష్ణాజీవాడి ఉన్నత పాఠశాలలో శుక్రవారం పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన గిర్మబోయిని గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానం చేశారు. డాక్టర్ రాజయ్య, గ్రామ పెద్దలు బాలకిషన్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీఎన్‌జీవోస్‌లో సభ్యత్వం



కామారెడ్డి అర్బన్ : జిల్లా నీటిపారుదలశాఖ, జిల్లా పంచాయతీ అధికారి, ముఖ్య ప్రణాళిక, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయాల ఉద్యోగులు శుక్రవారం టీఎన్‌జీవోస్ ప్రాథమిక సభ్యత్వం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్‌రెడ్డి, కేంద్ర సంఘం కార్యదర్శి ఎం.నాగరాజు తదితరులున్నారు.

జయశంకర్ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలో శుక్రవారం సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి విశ్వకర్మ సంఘం సభ్యులు భూమిపూజ చేశారు. స్థలదాత బిక్కన్‌రావుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ఎంపీపీ ముదాం నర్సిములు, స్థలదాత బిక్కన్‌రావు, విశ్వకర్మ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలో అంకోల్‌లో శుక్రవారం గ్రామ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో 150 మందికి మెడికవర్ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో జీపీ కార్యదర్శి సౌందర్య, నాయకులు చందూరి హన్మాండ్లు తదితరులున్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

లింగంపేట(ఎల్లారెడ్డి) : కాంగ్రెస్ పార్టీ వరంగల్ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు రంగారావు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఆయా గ్రామాలకు చెందిన భారతీయ కిసాన్ సంఘ్ గ్రామాల కమిటీ అధ్యక్షకార్యదర్శులు, కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. షరతుల్లేకుండా రూ. 2 లక్షలు మాఫీ చేయాలన్నారు. రైతుకూలీలకు ఏడాదికి రూ. 12 వేలు ఇవ్వాలన్నారు. రైతులు పండించిన అన్ని పంటలకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇవ్వాలన్నారు. చక్కెర కార్మాగారాలను వెంటనే తెరిపించాలన్నారు.


మాట్లాడుతున్న రంగారావు

కిసాన్ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు రంగారావు, కార్యదర్శి రాజాగౌడ్, విద్యుత్ వినియోగదారుల ఫోరం మెంబర్ రాజాగౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంజన్న తదితరులున్నారు.

'అమ్మ ఆదర్శ పాఠశాలల బిల్లులు చెల్లించాలి'



కామారెడ్డి అర్బన్/కామారెడ్డి టౌన్ : జిల్లాలోని 973 అమ్మ ఆదర్శ పాఠశాలల్లో తాగునీరు, విద్యుద్దీకరణ, మరుగుదొడ్లు, చిన్న మరమ్మతులకు సంబంధించి బిల్లులు మంజూరు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నందున వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీయూటీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పంపరి ప్రవీణ్‌కుమార్ డీఈవో ఎస్ రాజుకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఇంజినీరింగ్‌శాఖ క్వాలిటీ కంట్రోల్ సర్టిఫికెట్ అవసరం లేకుండా రూ.2 లక్షల్లోపు బిల్లులు చెల్లించవచ్చని నిబంధన ఉన్నందున అంతలోపు ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఇప్పటికి కేవలం 87 పాఠశాలలకు మాత్రమే పూర్తి బిల్లులు చెల్లించినట్లు డీఈవోకు వివరించారు.

ఓటర్ జాబితాలో తప్పులు ఉండొద్దు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : ముసాయిదా ఓటర్‌జాబితాపై అభ్యంతరాలను స్వీకరించి తుది ఓటర్‌జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలని నాగిరెడ్డిపేట మండల ప్రత్యేకాధికారి లక్ష్మీప్రసన్న సూచించారు. నాగిరెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జీపీ కార్యదర్శులతో ఆమె సమావేశం నిర్వహించారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో నాగిరెడ్డిపేట ఎంపీడీవో ప్రభాకరచారి ఉన్నారు. నాగిరెడ్డిపేట మండలంలోని గోపాల్‌పేట అంగన్‌వాడి కేంద్రాన్ని శుక్రవారం మండల ప్రత్యేకాధికారి లక్ష్మీప్రసన్న తనిఖీ


మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి లక్ష్మీప్రసన్న

చేశారు. కేంద్రంలో టీచర్ లేక ఇబ్బందిగా ఉందని ఎంపీడీవో ప్రభాకరచారి పేర్కొన్నారు.

వయోవృద్ధుల పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలి

కామారెడ్డి అర్బన్ : అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా విశిష్ట సేవలు అందిస్తున్న వయోవృద్ధులు, సంస్థలకు పురస్కారాలు అందించనున్నట్లు జిల్లా సంక్షేమాధికారి బావయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పురస్కారాల కోసం అర్హులైన వారు ఈనెల 25వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, హైదరాబాద్ మలక్‌పేట నల్గొండ క్రాస్‌రోడ్డులోని దివ్యాంగుల సంక్షేమ భవన్‌లో నేరుగా దరఖాస్తు చేసుకోవాలని పురస్కారాల విభాగాల కోసం సంబంధిత వెబ్‌సైట్‌లో చూడాలని జిల్లా సంక్షేమాధికారి బావయ్య సూచించారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రమదానం

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాల పరిసరాల్లో పారిశుధ్య కార్యక్రమం నిర్వహించి 5 కిలోల ప్లాస్టిక్ సీసాలు, కాగితాలు, ప్లాస్టిక్ తుక్కు చెత్తను సేకరించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టిలో కరిగిపోని ప్లాస్టిక్ చెత్తను సేకరించి పరిసరాలను శుభ్రం చేసినట్లు ప్రిన్సిపాల్ కే విజయ్‌కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికా


నినాదాలు చేస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

రులు జి చంద్రశేఖర్‌గౌడ్, వెంకటేశ్వర్లు, శారద, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

పార్ట్ టైం అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మద్నూర్(జుక్కల్) : మండలంలోని మేనూర్‌లోని జాతీయ రహదారిపై ఉన్న మోడల్ స్కూల్‌లో పార్ట్ టైం అధ్యాపకుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని పాఠశాల ప్రిన్స్‌పాల్ నర్సాగౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టీజీటీ మ్యాథ్స్, సైన్స్, సోషల్, పీజీటీ సివిక్స్ బోధనకు మోడల్‌లో ఖాళీలు ఉన్నాయని ప్రిన్స్‌పాల్ తెలిపారు. టీజీటీకి బీఈడీతో పాటు టీఈటీ, పీజీటీకి ఏంఏ అర్హత సాధించి ఉండాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 21వ తేదీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇంటర్వ్యూ, డెమో ఈనెల 24న ఉంటుందని, నిర్వహిస్తామని పేర్కొన్నారు. 9493293301లో సంప్రదించాలన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం


బంజారా తండాలో గణనాథుడి నిమజ్జన శోభాయాత్రలో గిరిజన మహిళల నృత్యాలు


టేక్రియాల్‌లో నిమజ్జనానికి తరలుతున్న వినాయకులు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని గోపాల్‌పేట, బంజారా తండాలో శుక్రవారం వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బంజరతండాలో వినాయక శోభాయాత్రలో గిరిజన మహిళలు సాంప్రదాయ నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. గోపాల్‌పేటలో ఉత్సాహంగా యాత్రలో నృత్యాలు చేశారు. పోచారం ప్రధాన కాలువలో వినాయకున్ని నిమజ్జనం చేశారు.

కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని టేక్రియాల్ గ్రామంలో శుక్రవారం వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. గురువారం రాత్రి ప్రారంభమైన వినాయకుని శోభాయాత్ర శుక్రవారం రాత్రి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా వినాయకులను ట్రాక్టర్‌లో ఉంచి డీజే, నాసిక్ డోల్లు, డప్పు చప్పుళ్ల మధ్య యువకులు నృత్యాలు చేశారు. అనంతరం టేక్రియాల్ గ్రామ చెరువులో నిమజ్జనం చేశారు. అలాగే చిన్నమల్లారెడ్డి గ్రామంలో రామ్‌దళ్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుని వద్ద పూజలు నిర్వహించారు. చిన్నమల్లారెడ్డి గ్రామంలో శనివారం రాత్రి శోభాయాత్ర ప్రారంభమై ఆదివారం నిమజ్జనం చేయనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

మిత్రుడికి అండగా..



రామారెడ్డి : రామారెడ్డి గ్రామానికి చెందిన ఒంటరి మల్లేష్ రెడ్డి ఏడాది మార్చి 11న దుబాయ్ అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడికి భార్య మంజుల ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. దీంతో చిన్ననాటి స్నేహితులందరూ కలిసి రూ. 1,39,000 సేకరించి ఇద్దరు కుమార్తెల పేరు మీద ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. శుక్రవారం బాధిత కుటుంబానికి ఖాతా పాస్ బుక్‌ను అందజేశారు. హైందవ సేన యూత్ సభ్యులు,మిత్రులు జీవన్ నాయక్, శివ శంకర్ ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి


తిర్మలాపూర్‌లో సిబ్బందికి సూచనలిస్తున్న మండల ప్రత్యేకాధికారి రాజు

బాన్సువాడ రూరల్ : వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు తమ ఇంటి చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, మురుగునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలని కామారెడ్డి జిల్లా విద్యాధికారి అధికారి రాజు సూచించారు. శుక్రవారం ఆయన బాన్సువాడ మండల ప్రత్యేకాధికారి హోదాలో మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో పర్యటించారు. ఫ్రై డే డ్రైడే పాటించాలన్నారు. ట్యాంకుల్లో క్లోనిరేషన్ చేయాలన్నారు. గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపీడీవో బషీరుద్దీన్, ఎంపీవో సత్యనారాయణరెడ్డి, పంచాయితీ కార్యదర్శి అవినాష్‌రెడ్డి , గ్రామస్థాయి అధికారులు ఉన్నారు.


పిట్లంలో మాట్లాడుతున్న డీఎల్‌పీవో నాగరాజు

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

పిట్లం(జుక్కల్): వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని డీఎల్‌పీవో నాగరాజు పేర్కొన్నారు. ఆయన మండల కేంద్రం అయిన పిట్లం గ్రామ పంచాయితీ పరిధిలో పంచాయతీ సిబ్బందితో కలిసి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ఇండ్లలోని కుండీలలో నిల్వ ఉన్న నీటిని తొలగిస్తూ, నీరు నిల్వ ఉండకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి యాదగిరి, వైద్య, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు.

నీరు నిల్వ ఉండకుండా చూడాలి


కొయ్యగుట్టలో నిల్వనీటిని తొలగిస్తున్న సిబ్బంది

బాన్సువాడ రూరల్ : మండలంలోని హన్మాజీపేట్, కొయ్యగుట్ట గ్రామాల్లో శుక్రవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. హన్మాజీపేట్ గ్రామంలో మురికి కాలువలను జీపీ కార్యదర్శి రాజేష్ శుభ్రం చేయించారు. కొయ్యగుట్టలో పరిసరాల పరిశుభ్రతపై గ్రామ ప్రత్యేకాధికారి ముజాహిద్ గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

కామారెడ్డి రూరల్ : పరిసరాలను ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆర్డీవో, మండల ప్రత్యేకాధికారి రంగనాథ్ సూచించారు. శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఆయన శాబ్దిపూర్ తండాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామాల్లోని వీధుల్లో మురికి నీరు నిల్వ ఉండకుండా, మురికి కాలువల్లో పూడిక తీయించారు. రోడ్ల పక్కన, వీధుల్లో చెత్త చెదారం పిచ్చి మొక్కలు తొలగించారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించుకోవాలని ఇందులో భాగంగా ఇళ్లలో నీటి కుళాయిల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. వాటర్ ట్యాంక్‌లను క్లోరినేషన్ చేయించాలన్నారు. పారిశుధ్యం ఎప్పటికప్పుడు నిర్వహించాలన్నారు. దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఎంపీడీవో నాగవర్ధన్, ఐకేపీ ఏపీఎం మొయిజ్, గ్రామ కార్యదర్శి క్రిష్ణాజ, సీసీ అంజాగౌడ్, ఆశా వర్కర్లు, ఐకేపీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కామారెడ్డి క్రైం : సైబర్ నేరాలతో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో 100, 108, 1930, 181 టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు. ప్రతి మహిళ ఫోన్‌లో టీ-సేఫ్ యాప్ ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. కళాబృందం సభ్యులు ప్రభాకర్, ఉమెన్ ఎంపవర్‌మెంట్ అధికారిణి శారద, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

మర్కల్‌లో స్వచ్ఛత ర్యాలీ



మర్కల్‌లో స్వచ్ఛత ర్యాలీ నిర్వహిస్తున్న మహిళా గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థినులు

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని మర్కల్ గ్రామంలో మహిళ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థినులు శుక్రవారం స్వచ్ఛ హీ సేవ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. ప్రధాన వీధుల్లో పరిసరాలను శుభ్ర పరిచారు. 8 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శోభారాణి, వైస్ ప్రిన్సిపాల్ శ్రావణి, కార్యదర్శి ప్రవంతి, అధ్యాపకురాలు ఉదయిని తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల 'పొలం బాట'



రాజంపేట : రైతులు బోరు మోటార్లకు కెపాసిటర్లను అమర్చుకోవాలని డీఈఈ కల్యాణ్ చక్రవర్తి సూచించారు. రాజంపేట మండలంలోని కొండాపూర్‌లో శుక్రవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో 'పొలం బాట' కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా స్టాటర్ల డబ్బాలు ప్లాస్టిక్ వాటిని మాత్రమే బిగించుకోవాలని, విద్యుత్ తీగలు పొలాల్లో ఇష్టానుసారంగా వేయకుండా పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. డీఈఈ కళ్యాణ్ చక్రవర్తి, ఏడిఈ కిరణ్ చైతన్య, ఏఈ మారుతి , సిబ్బంది పాల్గొన్నారు.

బోరు మోటారు ప్రారంభం


46వ వార్డులో నూతన బోరు మోటారును ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ ఇందుప్రియ

కామారెడ్డి టౌన్ : మున్సిపల్ పరిధిలోని 46వ వార్డులో నూతన బోర్ మోటారును మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, వార్డు కౌన్సిలర్ కోయల్‌కర్ కన్నయ్య, నాయకులు శ్రీనివాస్, కాలనీవాసులు పాల్గొన్నారు.

పాఠశాలలో హెల్త్ క్యాంప్



పిట్లం(జుక్కల్): మండలంలోని కుర్తి గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. క్యాంప్‌లో డాక్టర్ అర్జున్ పిల్లలకు ఎత్తు, బరువు, కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. హెచ్ఎం రవీందర్ జెట్టి, ఉపాధ్యాయులు శ్యాంసుందర్, విట్టల్ రావు తదితరులున్నారు.

సంక్షిప్తం

విద్యార్థులకు ఫిజియోథెరపి

పిట్లం(జుక్కల్): మండల కేంద్రంలోని భవిత సెంటర్‌లో శుక్రవారం వికలాంగ విద్యార్థుల కోసం ఏంఈవో దేవిసింగ్ ఆధ్వర్యంలో ఫిజియోథెరపి క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ క్యాంప్‌లో ఫిజియోథెరపిస్ట్ సారిక 9 మంది వికలాంగ విద్యార్థులకు ఫిజియోథెరపి పరీక్షలు నిర్వహించారు. ఉపాధ్యాయులు కమల్ కిషోర్, గంగాధర్ పాల్గొన్నారు.

గొర్రెలకు టీకాలు వేయించాలి

బిచ్కుంద(జుక్కల్) : గొర్రెలు, మేకలకు సీజనల్ వ్యాధులు రాకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని పశువైద్యులు, ఏడీఏ భాస్కరన్ తెలిపారు. రైతులు జీవాలకు వర్షాకాలం, చలికాలం సంబంధించిన పీపీఆర్ వ్యాధినివారణ టీకాలు వేసుకుంటే జీవాలు ఆరోగ్యంగా ఉంటాయన్నారు.

దేవునిపల్లిలో పోషణ్ అభియాన్

కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటా పోషణ్ సంబరాలు అంశం మీద విద్యార్థులకు అవగాహన కల్పించారు.హెచ్ఎం గంగాకిషన్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు అనసూయ,సరిత, మానస తదితరులు పాల్గొన్నారు.

ప్రతినెలా విద్యార్థుల ప్రగతిని సమీక్షించాలి

కామారెడ్డి రూరల్ : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ప్రగతిని నెలవారిగా అంచనా వేసి విద్యార్థులందరి సామర్థ్యాలను పెంపొందించడానికి తల్లిదండ్రులు సహకరించాలన్నారు. గురువారం మండలంలోని చిన్నమల్లారెడ్డి గ్రామంలోని బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్టోరియల్ అధికారి వేణుశర్మ మాట్లాడుతూ క్రమం తప్పకుండా విద్యార్థులను పాఠశాలకు వచ్చేవిధంగా తల్లిదండ్రులు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో హెచ్ఎం సాయిరెడ్డి, చైతన్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రైతులకు అండగా విజయ డెయిరీ

కామారెడ్డి రూరల్ : విజయ డెయిరీ పాడి రైతులకు అండగా నిలుస్తుందని తెలంగాణ విజయ డెయిరీ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ గుత్త అమిత్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ఆయనను వివిధ జిల్లాలకు చెందిన విజయ డెయిరీ జిల్లా అధ్యక్షుడు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయా జిల్లాల అధ్యక్షుడు పెండింగ్ పాల బిల్లులు వెంటనే చెల్లించే విధంగా చూడాలని కోరారు. ఈ విషయమై చైర్మన్ స్పందిస్తూ సకాలంలో బిల్లులు చెల్లించడానికి సుముఖత వ్యక్తం చేశారు. 10 రోజుల్లో జూలై 16 నుంచి ఆగస్టు 15 వరకు పాల బిల్లులు ఒకేసారి చెల్లిస్తామన్నారు. ఆయా జిల్లాల విజయ డెయిరీ జిల్లా అధ్యక్షులు ఉన్నారు.

టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీలో ఇద్దరికి చోటు

కామారెడ్డి టౌన్ : తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్(ఐజేయు అనుబంధ సంఘం)లో కామారెడ్డి జిల్లాకు చెందిన ఇద్దరు జర్నలిస్టులకు రాష్ట్ర కమిటీలో చోటు దక్కింది. రాష్ట్ర గ్రామీణ విలేకరుల సంక్షేమ కమిటీలో జిల్లా అధ్యక్షుడు రజనీకాంత్‌ను, రాష్ట్ర దాడుల నియంత్రణ కమిటీలో సభ్యుడిగా సీనియర్ జర్నలిస్టు ఇంద్రసేనారెడ్డిని నియమించారు.

నేడు ఆదర్శ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ రాజిరెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటలకు విధిగా హాజరు కావాలన్నారు.